మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: మార్చి 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురజాడ కళాక్షేత్రం వేదికగా జరుగునన్నారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల తరఫున చేపట్టాల్సిన ఏర్పాట్లపై మార్గ దర్శనం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు నిబంధనలకు అనుగుణంగా మహిళా దినోత్సవం నాటికి పూర్తి చేయాలని పేర్కొన్నారు. క్రీడా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ శాఖల మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని తెలిపారు. మహిళా సంఘాలు, ఎన్జీవోలకు ప్రాధాన్యత కల్పించి వారిని కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. బ్యాంకర్లు పెండింగ్‌లో ఉన్న ఎంఎస్‌ఎంఈ రుణాల మంజూరుపై దృష్టి సారించాలని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, పోలీస్, గ్రామీణ పేదరిక నిర్మూలన, విద్యాశాఖ తదితర శాఖలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్ష సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, పోలీస్, గ్రామీణ పేదరిక నిర్మూలన, విద్యాశాఖ , క్రీడలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

దంత ఆరోగ్యంపై విదేశీ విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-మధురవాడ: గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి ఆధ్వర్యంలో విదేశీ విద్యార్థులకు నోటి ఆరోగ్యం, దంత సంరక్షణపై మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దంత సంరక్షణ విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని, ఫాస్ట్‌ఫుడ్‌లకు, శీతల పానియాలకు అతిగా అలవాటు పడకూడదని సూచించారు. చిగుళ్ళ వ్యాధులు అందుకు గల కారణాలను వివరించారు. పెరియోడాంటిక్స్ విభాగం అధిపతి డాక్టర్ త్రినాద్ కిషోర్ పాల్గొని విదేశీ విద్యార్థులకు మార్గదర్శకం చేశారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రిలో అధునాతన దంత వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో దంత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.నరసింహరావు, దంత వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.35 వేలు చెల్లించాలి

మెడికల్ కాంట్రాక్టు వర్కర్ల ధర్నా

విశాలాంధ్ర-విశాఖ: విశాఖ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్టు శానిటేషన్ కార్మికులుగా పనిచేస్తున్న (ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్) సభ్యులు మంగళవారం ఉదయం 10 నుండి 12:30 గంటల వరకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏఐటీయూసీ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఉన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చినా దానిని అమలుచేయని కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కనీస వేతనం రూ.35 వేలు చెల్లించాలని, బేసిక్ వేతనంతో పాటు డీఏ చెల్లించాలని, గ్రాట్యుటీ ఇతర అలవెన్సులు చెల్లించాలని, కుటుంబానికి మెడికల్ అలవెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ శిబిరాన్ని ఏఐటీయూసీ జాతీయ ఉపధ్యక్షుడు డి. ఆదినారాయణ ప్రారంభించారు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఎస్ జె అచ్యుత రావు, మాధరావు, ఏపీ మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్రకార్యదర్శి జే డీ నాయుడు, రాజబాబు, విశాఖ ప్రభుత్వ హాస్పటల్ ఉద్యోగుల సంఘం నాయకులు అప్పలరాజు, గణేష్, మంగమ్మ, రాము, హేమలక్ష్మి, పద్మ, నాయుడు, రమణ, రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పడాల రమణ, జి వామనమూర్తి, పడాల గోవింద్, కాసుబాబు, ఎన్ నాగభూషణం పాల్గొన్నారు.

సచివాలయాలు సర్వే వేగవంతం చేయాలి

కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్

విశాలాంధ్ర-విశాఖ: సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువుగా అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల కీలక కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సమీక్ష సమావేశం జరిగింది. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టాల్సిన పలు సర్వేల పురోగతిపై సమీక్షించారు. పీ 4 సర్వే, మిస్సింగ్ హౌస్ హెూల్డ్ డేటా, ఎంఎస్‌ఎంఈ సర్వే, వర్క్ ఫ్రం హెూమ్, హౌస్ ఇమేజ్, జియో కోఆర్డినేట్లు, తోలు కళాకారుల సర్వేలను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఆధార్ లేని పిల్లలని గుర్తించాలన్నారు. పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు . ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో సర్వే ధృవీకరించాలని సూచించారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి సర్వే పురోగతిని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేలు సమర్థంగా నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వేగంగా అందించవచ్చునని అని కలెక్టర్ అన్నారు. సమావేశంలో డిఎల్డిఓ ఉషారాణి, జోనల్ కమిషనర్లు హాజరయ్యారు. ఎంపీడీవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం

మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర-విశాఖ సిటీ: ఎమ్మెల్సీ ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తాయని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫలితాలు తరువాత టిడిపి మంత్రులు నేతలు ప్రకటనలు చూసి ఆశ్చర్యం వేసిందన్నారు. రఘు వర్మ ఓటమి తరువాత మాకు సంబంధం లేదని అచ్చెం నాయుడు చెపుతున్నారు. కూటమి నేతలకు మాట మార్చడానికి సిగ్గు ఉందా అని అన్నారు. విద్య శాఖకు హెడ్ ముఖ్యమంత్రి కుమారుడు లోకేష్. ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తామని మోసం చేశారన్నారు. ఏనాడు జీతాలు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. ఉద్యోగుల కడుపు మంటకు నిన్నటి ఫలితాలు నిదర్శనంగా చెప్పుకోవచ్చు అన్నారు. రిగ్గింగ్ కు పాల్పడి పట్టభద్రుల ఎన్నికల్లో విజయం సాధించారు. ఓటమిని హుందాగా ఒప్పుకోండని హితవు పలికారు. ఎవరు గెలిస్తే వారే మా అభ్యర్థి అని చెప్పడం ఎంత దారుణం. కూటమి తరుపున మా అభ్యర్థి రఘు వర్మ అని అనేక సార్లు కూటమి నేతలు చెప్పారు. ఏ రోజు శ్రీనివాసుల నాయుడు మా అభ్యర్థి అని కూటమి నేతలు ప్రకటించలేదన్నారు. శ్రీనివాసులనాయుడు కూటమి తనకు మద్దతు ప్రకటించ లేదని స్పష్టం చేశారని పేర్కొన్నారు. అబ్బాయి రఘువర్మ అంటున్నారు. అచ్చం నాయుడు, రాంమోహన్ నాయుడు చెప్పిన దాంట్లో ఎవరి మాట నిజం అని, ఎవరికో పుట్టిన బిడ్డకు మీరు పేరు పెట్టవద్దన్నారు. కూటమి పాలనలో బ్లాఫ్లాగ్ బీచ్ అనే దాన్ని ఎత్తేసింది. ప్రభుత్వ చేతగాని చర్యలు వలన ఉత్తరాంధ్ర జిల్లాలు నష్టపోతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు వైఎస్ఆర్సీపీ దూరంగా ఉందని చెప్పారు. సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్తలు తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవిరెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు మొల్లి అప్పారావు, గండి రవికుమార్, జిల్లా అధికార ప్రతినిధి పళ్ళ దుర్గ, మంచాల మల్లేశ్వరి, అనుబంధం విభా గాల అధ్యక్షులు పెడాడ రమణి కుమారి, బోని శివ రామ కృష్ణ, మాజీ జోనల్ విభాగం ఇన్ ఛార్జ బి.పద్మవతి తదితరాలు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్స్ & మోటార్ కార్మికులకు సీఎం హామీని అమలు చేయాలి

ఏపీ ఆటోడ్రైవర్స్ & వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వామనమూర్తి

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలో భాగంగా మంగవారం రామాటాక్స్ జంక్షన్ వద్ద ఆటో అండ్ మోటార్ కార్మికులు నిరసన ధర్నా చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్లకు పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని, జీవో నెంబర్ 21 31 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డ్ చేస్తామని, జీవో నెంబర్ 21 31 రద్దుచేస్తామని, వాహన మిత్ర 15 వేలు ఇస్తామని ప్రభుత్వం భారీగా పెంచిన థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రోడ్‌టాక్స్ గ్రీన్ టాక్స్ లేబర్ టాక్స్ టోల్ పంజా ఫీజులను 30 శాతానికి తగ్గిస్తామని హామీ ఇచ్చి 9 నెలలు గడిచిన ఒక్క ఆమె అమలు చేయలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ఈ శాసనసభ సమావేశాల్లో డ్రైవర్ల డిమాండ్లు అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహానికి టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్లకు వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ 10 లక్షల రూపాయలు అమలు చేస్తామని హామీ 9 నెలలు గడిచిన ఒక్క హామీ కూడా అమలు చేయకుండా డ్రైవర్లను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. జరుగుతున్న రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులకు ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు డ్రైవర్ల సమస్యలపై చట్టసభల్లో చర్చించి కార్మికులకు ఇచ్చిన హామీలకు కావలసిన నిధులను ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలని, చదువుతున్న డ్రైవర్ల పిల్లలకు స్కాలర్షిప్ మంజూరు చేయాలని ,టాటా మ్యాజిక్ వ్యానులు కార్లు జీపులకు రోడ్ టాక్స్ గ్రీన్ టాక్స్ లేబర్ టాక్స్ తగ్గిస్తామని ఇచ్చినహామీలను అమలు చేయాలనీ కోరారు .ఈ ధర్నాలో యు శివాజీ , రావి కృష్ణ , దేవుడు, ఈశ్వర్, ఎస్అప్పలరాజు, టి రవి తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు పత్రాలతో 'భూమాయ'

రద్దయిన డి ఫామ్ భూముల కాజేసేందుకు కుట్ర....

రెవెన్యూ అధికారులు, రాజకీయనేతల అండదండలతోనే అక్రమాలు...

విశాలాంధ్ర-పీఎంపాలెం: విలువైన మధురవాడ ప్రాంతం లో ప్రభుత్వ భూములు కబ్జా కొనసాగుతూనే ఉంది. భూమాఫియా రాజకీయ నేతల అండదండలతో రెవెన్యూ అధికారులను గుప్పెట్లో పెట్టుకుని యదేచ్ఛగా భూ అక్రమాలకు పాల్పడుతున్నారు. మారికవలస ఓజోన్ వ్యాలీ సమీప స్థలంలో జేసీబీతో సదులు చేసి తప్పుడు పత్రాలతో కోట్లాది రూపాయల భూములను కాజేసేందుకు ఓ ముఠా తీవ్రంగా ప్రయత్నిస్తుంది. రద్దయిన డీఫారం పట్టా భూముల్లో తప్పుడు పత్రాలతో న్యాయస్థానాన్ని మభ్యపెట్టి రూ.కోట్లు విలువ చేసే స్థలాలను సొంతం చేసుకునేందుకు కొంతమంది ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. బహిరంగంగా ఇదంతా జరుగుతున్న రెవెన్యూ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రెవెన్యూ అధికారుల అండదండలతోనే భూ కబ్జాలు జరుగుతున్నాయని పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది అధికారులు ఆక్రమణలకు సహాయం అందిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మారికవలస ఓజోన్ వ్యాలీ సమీపంలో జేఎన్ ఎన్ యూఆర్ఎం సేవానగర్ ను ఆనుకుని ఉన్న సర్వే సంఖ్య 156/6లో 4 ఎకరాల 76 సెంట్లు డీ ఫారం స్థలాన్ని గతంలో రద్దు చేసింది. అందులో 2.26 ఎకరాల స్థలాన్ని ఏపీ టిడ్కో గృహాల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించింది. కానీ గృహాల నిర్మాణం చేపట్టలేదు. ఆ రద్దు చేసిన డీ ఫారం స్థలాన్ని కాజేసేందుకు కొంతమంది వ్యక్తులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానంలో ఉంటూనే ఆ స్థలాన్ని స్థిరాస్తి వ్యాపారం కోసం చదును పనులు నిర్వహించారు. అంతేగాక కొంత స్థలాన్ని అద్దె రూపంలో రూ.లక్షలు వసూలు చేసి అనధికారికంగా గొర్రెలు, మేకల సంత నిర్వహించుకునేందుకు అడ్డగోలు గా వ్యాపారులకు ఆ స్థలాన్ని ఇచ్చేశారు. స్థానికులు అక్కడ సంత నిర్వహించవద్దంటూ ఆందోళన, నిరసనలు సైతం నిర్వహించారు. అయినా యథా విధిగా సంత జరగడంతో పాటు ఆ స్థలంలో జేసీబీతో చదును పనులు చేశారు. పెద్దతొట్టె ఏర్పాటు చేసి మంచి నీరు సైతం సమకూర్చారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది ఆ స్థలంలోని చెట్టుకు తహసీల్దార్ సంత కంతో కూడిన నోటీసు అంటించారు. కోర్టు వివా దంలో ఉన్నందున ఇక్కడ ఎటువంటి పనులు, సంత నిర్వహించరాదని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవంటూ నోటీసు పెట్టి వెనుదిరిగారు. అయినా సంత ఎప్పటిలానే సాగింది. వెంకట్ నగర్ సమీపంలో కొమ్మాది సర్వేసంఖ్య 157/1లో 3.85 ఎకరాల డి ఫారం పట్టా భూమి గతంలో రద్దు చేసి వీఎంఆర్డీఏకు అప్పగిం చారు. కొంత స్థలాన్ని జేఎన్ఎన్‌ఆర్ఎం గృహాలకు కేటాయించారు. కానీ నిర్మాణాలు చేపట్టలేదు. కోట్లకు పైగా విలువ చేసే ఆ స్థలంలో కొంత కాజేసేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అది న్యాయస్థానంలో ఉంటూనే చదును చేసి కోళ్ల ఫారం ఏర్పాటు చేస్తు న్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సచివాలయ సిబ్బంది ఆ నిర్మా ణాలను అడ్డుకున్నారు. తగిన ధ్రువపత్రాలతో తహసీల్దార్ కార్యాల యాన్ని సంప్రదించాలని, అధికారుల అనుమతితో నిర్మాణాలు జరపాలని సూచించారు. కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో కోళ్ల ఫారం నిర్మాణాలు చకాచకా సాగిస్తు న్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రద్దు చేసిన డి ఫారం భూముల స్థితిగతులను పరిశీలించి రూ.కోట్లు విలువ చేసే భూములను సంరక్షించి వాటిని ప్రజా అవసరా లకు ఉపయోగించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్మించాలని లేదా పేదలకు ఇల్లు నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వీనుల విందుగా అప్పన్న నిత్య కళ్యాణం

విశాలాంధ్ర -సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా మంగవారం ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్ర నామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

ఉక్కు ఉద్యోగి మహేష్ మృతి తీరని లోటు

విశాలాంధ్ర-పెదగంట్యాడ: విశాఖ ఉక్కు కర్మాగారం ఎం.ఎం.ఎస్.ఎం విభాగం లో జనరల్ ఫోర్మెన్ గా విధులు నిర్వహిస్తూ, అనారోగ్యం తో ఆకస్మికంగా మృతి చెందిన ఆర్. మహేశ్వర్ రావు లేని లోటు పూడ్చలేనిదని స్టీల్‌ప్లాంట్ ఎం.ఎం.ఎస్.ఎం విభాగాధిపతి సైబాల్ సేన్ అన్నారు .మంగళవారం విభాగం లోని క్యాసెట్ ప్రిపరేషన్ సెక్షన్ లో మృతుడు మహేశ్వర్ రావు సంతాప సభ జరిగింది. ఈ సభకు సైబా ల్ సేన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహేశ్వర్ రావు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసే వారని , ఆయన లేని లోటు పూడ్చ లేని దని అన్నారు. ఇంకా కార్యక్రమం లో ఆపరేషన్ హెడ్ కృష్ణ ప్రసాద్, అధికారులు ఎం.డి. భోయర్, సీపీ నాయుడు, డి.శివప్రసాద్, కే.వి.ఎస్ మూర్తి, ఏ ఐటీయూసి కార్యదర్శి డి.దేముడు ప్రసంగించారు. ఇంకా కార్యక్రమం లో క్యాసెట్ ప్రిపరేషన్ ఉద్యోగులు , కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

మహిళా సమైఖ్య జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర -గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 63వ వార్డ్ కాకరలోయ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైఖ్య పతాకాన్ని బోనుల అచ్చియమ్మ ఆవిష్కరించారు. పిదప కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు ప్రముఖులు ప్రసంగించారు. ప్రస్తుత కాలంలో మహిళల పై జరుగుతున్న ఘోరాలను ప్రస్తావించారు. తెల్ల దొరల నుండి మనకు స్వాతంత్ర్యం సుమారు 77 ఏళ్ళు గడిచినా మహిళలకు రక్షణ లేదని అన్నారు. ఆయా ప్రభుత్వాలు మహిళా చట్టాలను కఠినతరం చేస్తున్న మానవ సమాజంలో మార్పు రాకపోవటం మాకు చాలా విచారకరంగా ఉందని అంటున్నారు. అడవిలో ఉన్న ముగా జీవుల్లో ఉన్న సఖ్యత, బంధాలు, అనుబంధాలు విలువ లేక పోవటం బాధాకరంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో మహిళా సమైఖ్య నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్ లైన్‌మెన్‌కు జాతీయ అవార్డు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : ఏపీఈపీడీసీఎల్ లైన్మెన్ గా అత్యుత్తమ పనితీరు కనబరచిన చింతూరు లైన్ ఇన్‌స్పెక్టర్ కె.గణేష్ జాతీయ స్థాయిలో ఉత్తమ లైన్మెన్ అవార్డు ను సాధించారని సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ, వాణిజ్య, పరిశ్రమ, గృహ వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించేందుకు ఎంతో శ్రమిస్తున్న లైన్మేన్ల సేవలను గుర్తించి వారికి ధన్యవాదాలు తెలిపేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కు చెందిన సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆధ్వర్యంలో థాంక్ ఏ లైన్మేన్ పేరిట లైన్మేన్ దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఏటా మార్చి 4న నిర్వహిస్తోందని సీఎండీ తెలిపారు. సంస్థ పరిధిలోని అన్ని సర్కిళ్లలో లైన్మేన్ దివస్ ను ఘనంగా నిర్వహించామని తెలిపారు. వర్షాలు, వరదలు, తుఫాన్ వంటి ప్రతికూల పరిస్థితులలో కూడా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అంకితభావంతో రేయింబవళ్ళు పని చేస్తూ విద్యుత్ వెలుగులు అందించేందుకు కృషి చేస్తున్న లైన్మేన్లకు సీఎండీ లైన్మేన్ దివస్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేసేందుకు ఈపీడీసీఎల్ అన్ని చర్యలు తీసుకుంటోందని లైన్మేన్లు విధి నిర్వహణలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన లైన్మేన్ దివస్ కార్యక్రమంలో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ చైర్మన్ ఘనశ్యామ్ చేతుల మీదుగా ఏపీఈపీడీసీఎల్ లైన్మేన్ గా అత్యుత్తమ పనితీరు కనబరిచి ఉత్తమ లైన్మేన్ అవార్డు ను అందుకున్న కె.గణేష్ తో పాటు, ఉత్తమ లైన్మేన్లు గా ప్రశంసలు పొందిన అనకాపల్లి సర్కిల్ కు చెందిన బి.మాణిక్యాలరావు, పార్వతీపురం సర్కిల్ పి.సింహాచలం కు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ లైన్మేన్లకు సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, సంస్థ డైరెక్టర్లు డి.చంద్రం, వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.

దేశంలోని న్యాయ వ్యవస్థపై పోరాటం చేస్తా

ఈవీఎంలను తీసి బ్యాలెట్ పెట్టాలి

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : దేశంలోని న్యాయ వ్యవస్థపై త్వరలో పోరాటం చేయబోతున్నట్లు ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ. పాల్ ప్రకటించారు మంగళవారం మధ్యాహ్నం అశీల్ మెట్ట దగ్గరలోని కే.ఏ పాల్ కన్వెన్షన్ సెంటర్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏళ్ల తరబడి న్యాయస్థానాల్లో లక్షల కేసులు పెండింగ్లో ఉన్నాయని, కోర్టుల తీర్పుల విషయంలో సత్వర న్యాయం జరగడం లేదని, తెలంగాణ హైకోర్టు మానభంగం విషయంలో ఆర్డర్ ఇవ్వడం లేదని ఈ మేరకు గుర్తు చేశారు. త్వరలో హ్యూమన్ రైట్స్, ఫండమెంటల్ రైట్స్, ఇండివిడ్యువల్ రైట్స్ తో భారత న్యాయవ్యవస్థపై పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో హత్యలు, ఆత్మహత్యలు జరుగుతున్నాయని, ఇంత జరుగుతున్న రేవంత్ రెడ్డి హెూమ్ శాఖ మంత్రిని నియమించలేదని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇక్కడ కూటమి ఓడిపోయిందని, డబ్బులు ఖర్చు పెట్టి కృష్ణ గోదావరి జిల్లాలో కూటమి ఎమ్మెల్సీ సీటు గెలిచిందని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం పోరాటం చేస్తూ అసెంబ్లీకి వెళ్లి ప్రశ్నించాలని పాల్ విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించినందుకు నటుడు పోసాని కృష్ణమురలిపై 14 కేసులు వేసారని తెలిపారు . కూటమి, వైసీపీ తెలుగు ప్రజలను మోసం చేశాయని, రెండు రాష్ట్రాల ప్రజలకు ప్రజాశాంతి పార్టీయే దిక్కని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి కెసిఆర్, కేటీఆర్, పవన్ కళ్యాణ్, ఎవరైనా నాతో డిబేట్ కి రాగలరా అని సవాల్ విసిరారు. విశ్వగురు అని చెప్పుకుంటున్న మోడీ విశ్వగురువు కాదని ట్రంప్ తో భేటీ అయినప్పుడు తేలిపోయిందన్నారు. ఇటీవల ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి 90 సీట్లు వరకు వచ్చాయని, ఈవీఎంల వలన 11 వచ్చాయని, పవన్ కి 21 సీట్లు వచ్చాయని ఆరోపించారు. ఈవీఎంలను తీసి బ్యాలెట్ ద్వారా ఎన్నికలు పెడితే అసలు రంగు తెలిసిపోతుంది అన్నారు.

పరిహారం ఇవ్వకుండా సాగు భూములు లాక్కుంటారా!

ఎమ్మార్వో కార్యాలయం ముందు పొర్లుపాలెం రైతులు ఆందోళన

విశాలాంధ్ర -పెందుర్తి: తరతరాలుగా సాగు చేసుకుంటున్న తమ భూములకు పరిహారం చెల్లించకుండా సింహాచలం దేవస్థానం అధికారులు, రైల్వే శాఖ అధికారులు దౌర్జన్యంగా లాక్కుంటున్నారని పెందుర్తి మండలం పొర్లుపాలెం, చీమలాపల్లి, చింతల అగ్రహారం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన రైతులు ఆందోళనకు దిగారు. పెందుర్తి ఎమ్మార్వో కార్యాలయం వద్ద సుమారు 200 మంది రైతులు నిరసన చేపట్టి దేవస్థానం రైల్వే శాఖ అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే వంట వార్పు చేసుకుని నిరసన వ్యక్తం చేశారు అనంతరం తాసిల్దార్ ఆనంద్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా అన్నదాతలు మాట్లాడుతూ పెందుర్తి సింహాచలం నార్త్ రైల్వే స్టేషన్ల మధ్య ఫ్లైఓవర్ నిర్మాణానికి తమ అనుభవంలో ఉన్న సాగు భూముల్లో సర్వే చేశారని, తమకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా, సమాచారం లేకుండా అన్యాయం చేస్తున్నా రని మండిపడ్డారు . తరతరాలుగా తాము సాగు చేసుకుంటున్న భూముల్లో ఫ్లైఓవర్ నిర్మాణానికి అధికారులు పూనుకోవడం విచారకరమని వాపో యారు. దీనిపై జిల్లా కలెక్టర్కు పెందుర్తి రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఆ భూములు సింహాచలం దేవస్థానానికి చెందినవంటున్న అధికారులు, అనుభవం హక్కు గానైనా తమకు పరిహారం చెల్లించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. గతంలో సింహాచలం దేవస్థానానికి రైతులకు సమానంగా పరిహారం చెల్లించారని తెలియజేశారు. తమ సమస్య పరిష్కారం కాని పక్షంలో నిరాహార దీక్ష చేపడతామని మీడియా ముఖంగా హెచ్చరించారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎత్తివేత

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: రాష్ట్రంలో వివిధ చోట్ల గ్రాడ్యుయేట్, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెలువడటం, ఇతర ప్రక్రియలు ముగియటంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎత్తివేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం సాయంత్రం తెలిపారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అన్ని కార్యక్రమాలు యథావిధిగా జరుగుతాయని పేర్కొన్నారు.

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్
5వ లైన్, ద్వారకానగర్, విశాఖపట్నం-530 016

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ సుదహరించిన అసామీలు బ్యాంకు యొక్క గాజువాక బ్రాంచి నుండి బంగారు వస్తువుల హామీపై అప్పు తీసుకుని బ్యాంకు యొక్క నిబంధనల ప్రకారము సదరు అప్పును నిర్ణీత కాలములో చెల్లించనందున అనేక పర్యాయములు నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించనందునను, ఈ దిగువ బ్రాంచికు సంబంధించిన ఋణగ్రహీతల యొక్క బంగారు వస్తువులు ఈ క్రింది తేదిలో వేలం వేయుట జరుగును. కావున ఆసక్తి ఉన్నవారు బహిరంగ వేలములో పాల్గొని సదరు వస్తువులను కొనుగోలు చేసుకొనవలసినదిగా కోరుచున్నాము. సదరు వేలం వేయు తేదిని మార్చుటకు గాని, రద్దు చేయుటకు గాని సంబంధిత బ్రాంచి మేనేజర్ సర్వహక్కులు కలిగియున్నారు. వేలములో వస్తువులు కొనుగోలు చేయు అసామీలు నిబంధనల మేరకు అమ్మకపువన్ను కట్టవలసియున్నది. కాలపరిమితి కారణంగా వేలం అదే రోజున పూర్తికాకపోతే తాజా ప్రకటన లేకుండా అవే నియమ నిబంధనలపై తరువాత రోజులలో వేరే బ్రాంచిలో జరిపించుటకు బ్యాంకు వారు సర్వహక్కులు కలిగియున్నారని గమనించగలరు. ఒకవేళ ఋణగ్రహీత మరణించిన పక్షములో వేలమునకు సంబంధించిన అన్ని నిబంధనలు వారి చట్టబద్ధ వారసులకు వర్తించును. ఒకవేళ ఇంతకు ముందు ఏ నోటీసు అయినను అందని యెడల ఇదే ఆఖరి నోటీసుగా భావించవలెను.
షరతులు : వేలములో పాల్గొనదలచినవారు రూ. 5,000/- (అక్షరములా ఐదు వేల రూపాయలు) ధరావత్తు సొమ్ము ఈ దిగువ తెలిపిన నక్కవానిపాలెం బ్రాంచిలో చెల్లించి రశీదు పొంది వేలములో పాల్గొనవచ్చును. వేలములో వస్తువులు పాడుకొన్న వారు వేలము సొమ్ము మొత్తమును వెంటనే చెల్లించి వస్తువులను పొందవలసియున్నది. అట్లు చెల్లించని యెడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. వస్తువుల నాణ్యతకు బ్యాంకుకు ఎటువంటి పూచీ లేదు. వేలములో పాల్గొన్నవారు వారి యొక్క పాన్ కార్డు మరియు ఫోటో ఉన్న పత్రము జెరాక్స్ కాపీ అనగా ఓటరు కార్డు /ఆధార్ కార్డు/పాస్‌పోర్ట్/ఏదైనా బ్యాంకు పాస్ పుస్తకము మొదలగునవి దరఖాస్తుతో సమర్పించవలసియున్నది.

బంగారు నగల వేలం ప్రకటన

వ. నెం.	అప్పు నెం.	ఋణగ్రస్తుని పేరు	వ. నెం.	అప్పు నెం.	ఋణగ్రస్తుని పేరు
గాజువాక బ్రాంచి, ఫోన్ : 0891-2517051					
1.	377053	నాహిద్ అఫ్షాన్	3.	377100	మొహ్మద్ నౌషద్ కలీమ్
2.	377070	మొహ్మద్ నౌషద్ కలీమ్			

వేలం వేయు తేది : 24-03-2025 , సోమవారం ఉదయం 11-00 గంటలకు
స్థలం : నక్కవానిపాలెం బ్రాంచి ఆవరణలో, డోర్ నెం. 50-40-5, ఎం.ఆర్.ఓ. ఆఫీసు వెనుక, నక్కవానిపాలెం, విశాఖపట్నం-13
తేది 04-03-2025, విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి

ఇన్ఫోసిస్ కోర్స్ లో 175 సర్టిఫికెట్లు పూర్తి చేసిన ప్రవల్లిక

విశాలాంధ్ర-తగరపువలస : భీమునిపట్నం మండలం గొల్లలపాలెం లో ఉన్న కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయంలో 10 వ తరగతి చదువుతున్న బి .ప్రవల్లిక ఇన్ఫోసిస్ కోర్స్ లో 175 సర్టిఫికెట్లు ముందుగా పూర్తి చేయడం వల్ల ఇంటర్నేషనల్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ప్లాట్ ఫామ్ నందు ఇంటర్వ్యూ కి ఎంపిక చేయబడింది. కావున ఆ ఛానెల్ వాళ్ళు ఎడష్టడ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎలవిస్ ఆంథోనీ ,డైరెక్టర్ అఫ్ ఫోటోగ్రఫీ ప్రతీక్ ,ఎడష్టడ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ యతిన్ శుక్ల , అసోసియేట్ డైరెక్టర్ ,ఎడష్టడ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ వాళు ్ళ విద్యాలయానికి వచ్చి ప్రవళ్ళిక ను ఇంటర్వ్యూ చేశారు. ఆ ఇంటర్వ్యూ కి ఎంపిక కాబడిన ప్రవళ్ళికను జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ .ప్రేమ్ కుమార్ , సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జె. చంద్ర శేఖర్ రావు , గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కలీషా బేగం అభినందించారు. చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ ఒకే విద్యార్థిని 175 సర్టిఫికెట్లు సాధించడం, తనను ఇంటర్వూ చేయడానికి డిల్లీ నుండి డిస్నీ ప్లస్ హాట్స్టార్ ప్లాట్ ఫాం వాళ్ళు భీమునిపట్నం లో ఉన్న మా కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయంకి రావడం హర్షించదగ్గ విషయం అని , తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. గతంలో సమగ్ర శిక్షా మాజీ అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కీర్తిశేషులు బి . శ్రీనివాస్ రావు ఇన్ఫోసిస్ వారితో మాట్లాడి మన విశాఖపట్నం లో ఉన్న కేజీబీవిలలో చదువుతున్న విద్యార్థినులు ఈ కోర్సులు చేయడానికి అనుమతి తీసుకు వచ్చారు.ఇన్ఫోసిస్ ఆన్ లైన్ లెర్నింగ్ ప్లాట్ ఫామ్ అయిన స్ప్రింగ్ బోర్డ్ లో ఉన్న టైమ్ మేనేజ్ మెంట్ కి సంబంధించి టైమ్ మేనేజ్ మెంట్, ఎలక్ట్రానిక్స్, హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్, డ్రోన్, రోబోటిక్ కోర్సులు, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ డేటా బేసిస్ మొదలైన కోర్సులు చేసి 100 సర్టిఫికెట్ లు సాధించింది.ఆగస్టు నెలలో విద్యాశాఖామంత్రి శ్రీలోకేష్ పాఠశాల సందర్శన సమయంలో ఈ విషయం తెలుసుకుని విద్యార్థినులను అభినందించి ఇంకా ఎక్కువ కోర్సులు చేయమని చెప్పారు.తరువాత ప్రస్తుత సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జె.చంద్ర శేఖర్ రావు, జీసీడిఓ కలీషా బేగం నేతృత్వంలో కంప్యూటర్ టీచర్ మహా లక్ష్మి సహకారంతో ప్రవలిక ఇప్పటికి 175 సర్టిఫికేట్ లు సాధించింది . ఇందు నిమిత్తం ఈ రోజు ఇంటర్నేషనల్ డిస్నీ ప్లస్ వాళ్ళు విద్యాలయానికి వచ్చి ఇంటర్వూ షూట్ చేసారు. లెర్నింగ్ ఇన్ఫోసిస్ సాయి నరేంద్ర వాడిరాజు మా స్టూడెంట్స్ ఇన్ని మంచి కోర్సులు చేయడానికి సహకరించారు.త్వరలో ఆ ఇంటర్వ్యూ వీడియో డిస్నీ హాట్స్టార్ లో ప్రచారం కాబోతుంది అని ప్రిన్సిపాల్ సంతోష%శీ% వ్యక్తం చేశారు.ఈ రోజు ఈ ఇంటర్వూ లో పాల్గొన్న ప్రవలికను ప్రిన్సిపాల్ శ్రీమతి గంగా కుమారి ,టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్,మరియు విద్యార్థినులు అభినందించారు.

గీతంలో నాస్కామ్ కెరీర్ ఫెయిర్‌కు విస్తృత ఏర్పాట్లు

విశాలాంధ్ర-మధురవాడ: ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి మరియు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థలతో కలిసి నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) ఈ నెల మార్చి 5,6 తేదీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహిస్తున్న కెరీర్ ఫెయిర్‌కు అనూహ్య స్పందన లభించింది. ఈ కెరీర్ ఫెయిర్‌లో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి 33,682 మంది యువత తమ పేర్లను నమోదు చేయించుకున్నారని నిర్వాహక కమిటి తెలిపింది. ఈ కెరీర్ ఫెయిర్‌కు ఇంజనీరింగ్ తదితర సాంకేతిక విద్యార్హతలు గల వారితో పాటు ఆర్ట్స్, సైన్స్, ఐటిఐ, పాలుటెక్నిక్ డిప్లమా పూర్తిచేసిన విద్యార్థులకు అర్హత కల్పిస్తున్నారు. దాదాపు 50 ప్రముఖ కంపెనీలు ఈ కెరీర్ ఫెయిర్‌లో పాల్గొనున్నాయి. దీని కోసం గీతం విశ్వవిద్యాలయంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. దాదాపు 200 మంది పైగా విద్యార్థులు, అధ్యాపకులు బృందాలుగా ఏర్పడి కెరీర్ ఫెయిర్‌కు వచ్చేవారికి మార్గదర్శకం చేయనున్నారు. ఈ ఫెయిర్‌లో పాల్గొనే యువత ఆన్‌లైన్‌లో తాము రిజిస్టర్ అయిన వివరాలను గీతంలోని ఇంటర్వ్యూ విభాగాలలో చూపించి ప్రవేశానికి అనుమతి పొందాల్సి ఉంటుంది. అలాగే తమ గుర్తింపు తెలిపే ఆధార్ కార్డును సహితం వెంట తెచ్చుకోవలసిందిగా సూచిస్తున్నారు. వీటితో పాటు తమ విద్యార్హతలను ధృవీకరించే సర్టిఫికేట్‌లను కంపెనీలు ఇంటర్వ్యూ చేసే సమయంలో చూపించాల్సి ఉంటుంది. కాగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే యువత రైల్వే స్టేషన్, ఆర్.టి.సి. కాంప్లెక్స్‌ల నుంచి భీమిలీ వైపు వెళ్ళే బస్సుల ద్వారా గీతంను చేరుకోవచ్చునని నిర్వాహక కమిటి సూచిస్తోంది.ఈ కెరీర్ ఫెయిర్‌ను సద్వినియోగం చేసుకోలసిందిగా గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ సూచించారు.

బుచ్చి రాజుకు అభినందనలు తెలియజేసిన రూపాకుల రవికుమార్

విశాలాంధ్ర-పద్మనాభం : శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చ రల్ యూత్ అకాడమీ రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ ప్రకృతి చికిత్సలయము మహా రాణిపేట భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం ఆధ్వర్యంలో నేడు ప్రకృతి చికిత్సల ఆవరణలో విశ్రాంత ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ బుచ్చిరాజు అభినందన సభ ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఎన్ ఏ ఎన్ మూర్తి పిల్లల వైద్య నిపుణులు మరియు డాక్టర్ ఎన్ సుబ్రహ్మణ్యం న్యూరో సర్జరీ వైద్య నిపుణులు డాక్టర్ కే కృష్ణ కిషోర్ ప్రముఖ ఈ ఎన్ టివైద్య నిపుణులు డాక్టర్ ఎస్ లక్ష్మీనారాయణ మరియు విశాఖ నగర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎం ఎం ఎన్ పరశురామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ ఏ ఎన్ మూర్తి మాట్లాడుతూ నిస్వార్థ సేవలు గుర్తింపునిస్తాయని సేవలో ఆనందం ఉన్నదని అన్నారు డాక్టర్ బుచ్చిరాజు వ్యక్తిత్వము గొప్పదని ప్రిన్సిపాల్ గా నాణ్యమైన ఉన్నతమైన సేవలందించారని కొనియాడారు గౌరవ అతిథి డాక్టర్ ఎన్ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ బుచ్చిరాజు మెడికల్ కాలేజ్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలియజేశారు డాక్టర్ కృష్ణ కిషోర్ బుచ్చిరాజు అంకిత భావాన్ని సమయపాలనను పాటించారని ప్రతి విద్యార్థి వీరి అడుగుజాడలలో నడవాలని కోరారు బిజెపి అధ్యక్షులు శ్రీ పరుశురామరాజు ప్రసంగిస్తూ బుచ్చిరాజు నిగర్వి నిడారంబరుడని సమాజంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్నారని భావి జీవితము వీరి ఆనందంగా గడపాలని కోరారు ఈ సందర్భంగా డాక్టర్ బుచ్చిరాజుకి ప్రకృతి చికిత్స ఆలయం మరియు బిజెపి వైద్య విభాగము,కేజీహెచ్ స్ట్రీట్ వెండర్స్, నైట్ ఫుడ్ కోర్ట్ , పద్మనాభ మండలం బిజెపి ప్రతినిధులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఏపీ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్, ప్రొఫెసర్ పుల్లారావు, డాక్టర్ శ్రీ లక్ష్మి, టమటపు నాగమణి, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, చొక్కాకుల రాంబాబు, ఓ ఆల్బర్ట్స్ వెంకటేశ్వరరావు, దేవర చంద్రశేఖర్ రామారావు, గోవింద్ సుశీల సత్యనారాయణ, మచ్చ సోమేశ్, కే ఈశ్వరరావు ఎర్నాయుడు, శారద, సన్యాసమ్మ, తోటమ్మ, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు ఘనంగా సన్మానించారు.

పరుగులు పెడుతున్న అభివృద్ధి ...

నూతన హంగులతో రహదారులు...

భీమిలి శాసనసభ్యులు గంటా చొరవతో మరికొన్ని పనులకు మోక్షం

విశాలాంధ్ర-ఆనందపురం : తెలుగుదేశం జనసేన బిజెపి , ఎన్డీఏ కూటని ప్రభుత్వం అధికారం చేపట్టి న నాటి నుండే అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం దూసుకెళ్తుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రోడ్ల పనులకు మహర్దశ పట్టింది అందులో భాగంగా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో భీమిలి శాసనసభ్యులు మాజీ మంత్రి, గంటా శ్రీనివాసరావు చొరవతో మండలంలో పలు రోడ్లకు మోక్షం లభించింది. గత ప్రభుత్వ%శీ% లో రోడ్లను పట్టించుకునే దాఖలాలు లేవు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు పనులు మిగిలిపోయాయి అందువల్ల గుంతల రోడ్లలో తరచు ప్రయాణాలు సాగిస్తూ ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండేవారు. వైసీపీ ప్రభుత్వం రోడ్లను పట్టించుకునే ఊసే లేదు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రహదారులను పూర్తిస్థాయిలో నూతన హంగులతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి సుమారుగా 90 శాతం రహదారులకు పనులను పూర్తి చేశారు. మిగిలినవి మార్చి చివరి నాటికి పూర్తయ్యే అవకాశం ఉన్నందున, ఆనందపురం మండలంలో మొదటి దశ, రెండవ దశ సుమారు నాలుగు కోట్ల రూపాయలు తో రహదారులు అభివృద్ధి పంచాయతీలతో పాటు, గ్రామాల్లో కూడా రోడ్లు పనులు చేయడంపై మండల నాయకులు మాజీ ఎంపీటీసీ, తర్లువాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, మండల అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ తాట్రాజు అప్పారావు, మామిడిలోవ సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జున్ రావు, మాజీ వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, మహంతి శివాజీ, బంటుపల్లి శ్రీనివాసరావు, గోవిందరావు (బుజ్జి), వానపల్లి ముత్యాలరావు, వరప్రసాద్, బమ్మిడి సూర్యనారాయణ, విశాఖ జిల్లా జనసేన రూరల్ కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు,జనసేన మండల అధ్య క్షులు తమ్మిన అప్పలరాజు, , జనసేన ప్రధాన కార్యదర్శి మూర్తి, కనమాం సర్పంచ్ ఆబోతు అప్పల రాము, పాండ్రంకి అప్పలరాజు, తెలుగుదేశం , జనసేన, బిజెపి మండల నాయకులు మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులకు గంటా శ్రీనివాసరావు కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పెందుర్తి : ఈ నెల 17 నుండి మార్చి 23 వరకు క్షయవ్యాధి నివారణ వారోత్సవాలలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా క్షయ నివారణా అధికారి పూర్ణేందర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం పురుషోత్త పురం అర్బన్ ప్రాథమిక కేంద్రం, చినముషిడివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు క్షయవ్యాధిపై అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తపురం చిన్నముసిడివాడ వైద్యాధికారులు డా.హనీష, డాక్టర్. వసంత, స్థానిక ఎంపీ యూపీ, నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రెండు వారాలకు మించిన ఎడ తెరపిలేని దగ్గు సాయం కాలం జ్వరం, క్రమంగా బరువు తగ్గడం, కళ్లెలో రక్తం పడటం వంటి లక్షణాలు క్షయ వ్యాధికి చిహ్నాలని వెల్లడించారు. ఈ వ్యాధి గాలి తువర్ల ద్వారా ఒక్కరి నుండి మరొకరికి ఈ వ్యాధి సోకుతుందని తెలిపారు. అయితే క్షయవ్యాధి పూర్తిగా నయం అవుతుందని క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడాలని పౌష్టిక ఆహారం తీసు కోవాలని సూచించారు. వ్యాధిగ్రస్తులకు కేంద్ర ప్రభుత్వం నెలకు 1,000/- ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం టి.బి యూనిట్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ వానపల్లి శ్రీనివాస రావు, హెల్త్ విజిటర్ శ్రీనివాస్, హెచ్ వి మున్ని చెల్లయ్యమ్మ, శ్యామల పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన కోరాడ

విశాలాంధ్ర-ఆనందపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ, భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా భీమిలి నియోజకవర్గం లో కొన్ని సమస్యల గురించి తెలియపరిచినట్లు సమాచారం. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు సమస్యలూ పరిష్కారానికి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా కోరాడ రాజబాబు తెలిపారు.

ఉద్యోగ విరమణ చేసిన అనిపెద్ది కు అభినందన సభ

విశాలాంధ్ర-పెదగంట్యాడ : స్టీల్ ప్లాంట్ లో 36 సంవత్సరాలు సర్వీస్ చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన అనిపెద్ది మెసెన్ రావుకి అభినందన సభ జరిగినది సభ అధ్యక్షులు వహించిన నమ్మి అప్పలనాయుడు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి గారు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ లో ట్రేడ్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేస్తూ కార్మికులకి వెలలేని సాయం అందించారు. మరియు ముఖ్య అతిథి ఏ యు టి సి జనరల్ సెక్రెటరీ ఆదినారాయణ గారు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు మరువలేనివాని అని చెప్పారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్మిక నిర్వాసితుల నాయకులు పులి వెంకట రమణా రెడ్డి, నాయకులు హెచ్ఎంఎస్ అధ్యక్షులు దొమ్మేటి అప్పారావు, ఐ ఎన్ టీ యూ సి కాంట్రాక్ట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు మంత్రి శంకర్ నారాయణ, నక్క వెంకటరమణ,జే రామకృష్ణ,జగదీష్,మా లక్ష్మి నాయుడు, నమ్మి అప్పారావు. తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ శివాజీనగర్ లో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర -విశాఖ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం 4 గంటలకు విశాఖ జిల్లా ఆరిలోవ శివాజీనగర్ లో బి. పుష్పలత అధ్యక్షతన ఏరియా సీనియర్ నాయకురాలు కె.వీరకన్యమ్మ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు కె.వనజాక్షి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఏ బేగం, సమితి సభ్యురాలు ఏ దేవుడమ్మ, శివాజీ నగర్ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

..